# చెప్పింది కోటి రూపాయలు... ఇచ్చింది 25 లక్షలు.. 75 లక్షలు స్వాహా...!

### కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు, కార్మికుల పట్ల వారి నిబద్ధతకు నిదర్శనం.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి అగ్నిప్రమాదంలో చనిపోయిన బాధితులకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇస్తామని గొప్పలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.ఇచ్చింది రూపాయలు 25 లక్షలు మాత్రమే.రూపాయలు కోటి ఇస్తామని చెప్పి 25 లక్షలు ఇచ్చినట్లు హైకోర్టులో తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి కంపెనీ అగ్నిప్రమాదం బాధితులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని హైకోర్టులో పిల్ వేసిన రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు.ఈ పిల్ విచారణలో భాగంగా మృతుల కుటుంబాలకు రూపాయలు25 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షల నష్టపరిహారం ఇచ్చామని హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం తరపు న్యాయవాది.కౌంటర్ దాఖలు చేసేందుకు పిటిషనర్ తరపు న్యాయవాది సమయం కోరడంతో,సెప్టెంబర్ 17వ తేదీకి విచారణ వాయిదా వేసిన హైకోర్టు వర్గాలు తెలిపాయి.

# నాగులపల్లిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సాయిచరణ్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీలోని నాగులపల్లి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు బీఆర్ఎస్ యువనాయకులు బాలగౌని సాయిచరణ్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ముందుగా స్వామివారి పూజలో భాగస్వామ్యమై, అర్చకుల వద్ద నుండి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సాయిచరణ్ గౌడ్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు సామరస్యానికి, ఐక్యతకు ప్రతీక.ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో ఈ పండుగను జరుపుకోవాలి అని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖశాంతులు కలగాలని విఘ్నేశుడిని ప్రార్థించారు.స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, వినాయకునికి మొక్కులు చెల్లించి, భక్తి నినాదాలతో గణనాధుడిని వందనించారు.

# పలు వినాయక మంటపాలను దర్శించుకున్న బిఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐలాపూర్, పటేల్ గూడా, కృష్ణారెడ్డిపేట్ ప్రాంతాల వివిధ కాలనీలలో గణనాథుడైన శ్రీ విగ్నేశ్వరుని మహోత్సవాల సందర్భంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని, భక్తులతో కలిసి పూజలు చేసి, ప్రసాదం స్వీకరించిన బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.సమాజ సేవే నిజమైన పూజ అనే తత్వాన్ని అనుసరిస్తూ, ప్రతి ప్రాంతంలో ప్రజలతో కలసి అన్నదానంలో భాగస్వాములు కావడం ద్వారా ఆనందం పంచుకున్న సందర్భం.ఈ సందర్భంగా గ్రీన్ ఫీల్డ్, హరివిల్లు కాలనీ, యాక్సిస్ హోమ్స్, సృజనలక్ష్మి ఫేస్-3, ఫేస్ -2, ఫేస్-4, కృష్ణారెడ్డిపేట్, ఐలాపూర్, పటేల్ గూడా, జిన్నారం మండలానికి చెందిన ఊట్లు తదితర కాలనీలు లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక భక్తులు, కాలనీవాసుల ఆత్మీయ ఆహ్వానం అందుకున్నారు.భక్తి మార్గంలో సేవ చేసుకునే భాగ్యం కలగడం ఎంతో సంతోషంగా భావిస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, ముందునూ ఇలాగే ప్రజలతో కలసి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని పేర్కొన్నారు.





# వినాయక నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

### పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లు

### జిహెచ్ఎమ్‌సి అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ వ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలు ప్రారంభమయిన సందర్భంగా శనివారం ఉదయం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎమ్‌సి డిప్యూటీ కమిషనర్ సురేష్, జి హెచ్ ఎమ్ సి ఎ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ విజయ్, జి హెచ్ ఎమ్ సి డిప్యూటీ ఇంజనీర్ కృష్ణవేణి లతో కలసి డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల సాకి చెరువును సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ వినాయక విగ్రహాల నిమజ్జనం కొరకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జన వేడుకలలో భారీగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని,దారి పొడుగున లైట్లను ఏర్పాటు చేయాలని,పెద్ద విగ్రహాల కోసం భారీ క్రేన్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం డివిజన్ పరిధిలోని భగత్ గల్లీలో గల చిన్న మసీదును కార్పొరేటర్ సందర్శించారు. మసీదు ఆవరణంలో పిచ్చి మొక్కలు పెరగడంతో,తరచూ పాములు వస్తున్నాయని కార్పొరేటర్ కి తెలియజేయగా,వెంటనే పిచ్చి మొక్కలు తొలగించాలని ఎంటమాలజీ నాగరాజుని కార్పొరేటర్ ఆదేశించారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలకు మంజీరా నీటి కనెక్షన్లు ఇచ్చి, ప్రతిరోజు మంజీరా నీరు సరఫరా చేయాలని సిపిఎం పటాన్చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ మేరకు ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో నవ్యా తులసి, నవ్య ప్రైడ్, ఇంద్ర ప్రస్థాన్ కాలనీ, మహాదేవపురం, ఆనంద్ సాయి నగర్, సాయి నగర్, సిటిజన్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, వీకర్ సెక్షన్, సాయి వైభవ్ కాలనీ, ఇంద్రపురి అన్ని కాలనీలకు మంజీరా నీటి కనెక్షన్లు ఇచ్చి, ప్రతిరోజు మంజీరా నీటిని సప్లై చేయాలని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో సంబంధిత అధికారులు ముందుచూపు ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న మంజీరా నీటి కనెక్షన్లు వారం రోజులకు ఒకసారి 20 నిమిషాల పాటు నీరు రావడంతో ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కాలనీల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సామర్థ్యాన్ని పెంచాలని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కాబట్టి కాలనీల అభివృద్ధి కోసం దృష్టి సారించాలని అన్నారు. అన్ని కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో వర్షపు నీటిలో దోమల ఉంటున్నాయని, దోమల నివారణకు పిచికారి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ సురేష్ కుమార్,సుధీర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, మధుసూదన్,నవీన్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తన్న యాదవ్ ఆధ్వర్యంలో కొండాపూర్ లోని హుడా కాలనీలో,మాజీ కౌన్సిలర్ జగదీష్ ఆధ్వర్యంలో గ్రీన్ ఫీల్డ్ కాలనీలో,డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో,ఆల్విన్ కాలనీలో,డివిజన్ పరిధిలోని పాత మార్కెట్ వద్ద గల GHMC వాటర్ వర్క్స్ HMWS కార్యాలయంలో తదితర వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని,విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఆహారాన్ని వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, వీర్ల ప్రకాష్ రావు,మాజీ ఎంపీటీసీ మాణిక్ ప్రభు,మిల్క్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన చింతా






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఎరువుల కొరతపై అగ్రికల్చర్ కమిషనర్ కి కేటీఆర్, హరీష్ రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో కలసి వినతి పత్రం ఇచ్చిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.గత నెల రోజులుగా రైతులు నిద్రాహారాలు మాని తెల్లవారు జాము నుండే పడిగాపులు కాస్తుంటే మీకు పట్టింపు లేదా అంటూ ప్రశ్నించారు.కరోనా లాంటి విపత్తు సమయంలో కూడా మేము ఎరువులు అందించాం.. ఇప్పుడు ఏమైంది అంటూ నిలదీత.యూరియా మీద స్పష్టమైన హామీ ఇచ్చేవరకు, కదిలేది లేదంటూ వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఎరువుల కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన మఠం బిక్షపతి స్వామి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండలం కేరూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ చైర్మన్ వినోద్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్ళి వారిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన రాష్ట ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి. ఆయన వారి కుటుంబానికి అన్ని విధాలుగా భరోసా ఉంటామని చెప్పడం జరిగింది.

# అన్నదానం కార్యక్రమాలలో పాల్గొన్న ఆదిత్యరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో జరిగిన అన్నదానం కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు. శ్రీరామ్ నగర్ కాలనీ, సిటిజెన్ కాలనీ,నాయకోటి బస్తీ, ప్రణీత్ కాలనీ, వెంకటేశ్వర టెంపుల్, గోనెమ్మ బస్తీ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో స్థానిక ప్రజలతో కలిసి అన్నదానంలో భాగమయ్యారు. ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ దానాలలో అన్నదానం గొప్పదనాన్ని మన పూర్వులు చెప్పారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప పుణ్యం లేదు. సమాజంలో ప్రతి ఒక్కరు తమ వంతు సహాయం చేస్తూ ముందుకు రావాలి అని అన్నారు.అలాగే, అన్నదానం కార్యక్రమాలలో పాల్గొన్న నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.



